teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 210 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 1 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల ₹5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## నేడు పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ 2026-27

### నిర్మలా సీతారామన్ వరుసగా 9వ సారి ప్రసంగం



న్యూ ఢిల్లీ, జనవరి 31 (తీన్మార్ న్యూస్): ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈరోజు లోక్‌సభలో 2026-27 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు. దిగువ సభలో బడ్జెట్‌ను సమర్పించిన తర్వాత, బడ్జెట్ కాపీని రాజ్యసభలో ప్రవేశపెడతారు. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మూడవ పదవీకాలంలో ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్ అవుతుంది. బడ్జెట్ తయారీకి ముందు, ఆర్థిక మంత్రి ఆర్థికవేత్తలు, కార్మిక సంఘాలు, విద్య మరియు

మిగతా 2 లో

## దేశవ్యాప్తంగా ఉగ్ర ముప్పు

నవంబర్, డిసెంబర్‌లలో భారీ దాడులకు కుట్ర

దర్యాప్తు సంస్థల హై అలర్ట్

నిఘా వర్గాలకు అందిన కీలక సమాచారం



న్యూ ఢిల్లీ, జనవరి 31 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ సహా దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వచ్చే నవంబర్, డిసెంబర్ నెలల్లో ఉగ్రవాదులు భారీ దాడులకు కుట్ర చేస్తున్నారని దర్యాప్తు సంస్థలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఉగ్రముప్పు పొంచి ఉన్న ప్రాంతాలను శనివారం దర్యాప్తు సంస్థలు అప్రమత్తం చేశాయి. దాడుల కోసం పెద్ద ఎత్తున విదేశీ ఆయుధాలను

మిగతా 2 లో



# ముగిసిన మేడారం మహాజాతర

## వనంలోకి సమ్మక్క.. కన్నెపెల్లికి సారక్క

- రాత్రి 7:55 గంటలకు పరిసమాప్తమైన వేడుక
- దేశ నలుమూలల నుండి పోటెత్తిన భక్తులు
- నిలువెత్తు బంగారంతో తీరిన మొక్కులు
- తిరుగు ప్రయాణంలో రద్దీ.. కిక్కిరిసిన క్యూలైన్లు, బస్టాండ్లు
- 12 వేల ట్రిప్పులతో భక్తులను చేరవేస్తున్న ఆర్టీసీ బస్సులు
- సంప్రదాయ వేడుకలతో నాలుగు రోజులు ఘనంగా ఉత్సవం
- దిగ్విజయంగా ముగించిన కలెక్టర్, ఎస్పీ బృందం



02

## ఇంటి గోడలకు నోటీసులు అంటించడం అక్రమం



- నా గౌరవానికి భంగం కలిగించేలా పోలీసుల చర్యలు
- సిట్ నోటీసులపై కేసీఆర్ ధ్వజం విచారణకు సహకరిస్తా..
- 65 ఏళ్లు దాటిన వారిని నివాసం వద్దే విచారించాలి
- పార్లమెంట్, సుప్రీం మార్గదర్శకాలను ఉల్లంఘించొద్దు
- నిబంధనలు పాటించాల్సిందే

02

## హార్వర్డ్‌లో విద్యార్థిగా మారిన ముఖ్యమంత్రి

రైజింగ్ 2047 విజన్‌తో రేవంత్ రెడ్డి సరికొత్త ప్రస్థానం

అంతర్జాతీయ వేదికపై నాయకత్వ పాఠాలు

లీడర్‌షిప్ ఇన్ ది 21ర్ సెంచరీ కోర్సు పూర్తి చేసిన సీఎం



న్యూ ఢిల్లీ, జనవరి 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హార్వర్డ్ విశ్వవిద్యాలయ పర్యటన ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉండి కూడా ఒక విద్యార్థిలా మారి ఆయన నేర్చుకున్న తీరు, అక్కడి విద్యార్థులతో ఆయన జరిపిన సంభాషణలు

మిగతా 2 లో



## ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సర్వం సిద్ధం

- ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు నిర్వహణ
- ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు
- రాష్ట్రవ్యాప్తంగా 1,440 కేంద్రాలు
- హాజరుకానున్న 5 లక్షలకు పైగా విద్యార్థులు

.. వివరాలు 6లో

## ఫోన్ ట్యాపింగ్ సెగ




- కేసీఆర్‌కు నోటీసులపై బీఆర్ఎస్ ఆగ్రహం
- నేడు రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసనలు
- 12 వేల గ్రామాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం
- కేటీఆర్ పిలుపుతో కదులుతున్న పార్టీ శ్రేణులు

హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఈ వ్యవహారంలో ఇప్పటికే అధికారులతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలను విచారించిన సిట్ అధికారులు తాజాగా మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో బీఆర్ఎస్ నేతులు, న్యాయ నిపుణులతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కేసీఆర్ హైదరాబాద్ లోని తన

మిగతా 2 లో

## కేంద్ర బడ్జెట్‌లో "తెలంగాణకు న్యాయం చేయాలి"

- ఎనిమిది మంది గెలిచినా రాష్ట్రానికి దక్కిందేమిటి..?
- అన్యాయం జరిగితే బాధ్యత వహించాలని హెచ్చరిక
- కేంద్రంపై మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజం



హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో తెలంగాణను నిర్లక్ష్యం చేయొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వానికి వివక్ష

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

- నిందితుల వేటలో ప్రత్యేక బృందాలు
- సీపీ సజ్జనార్ కీలక ప్రకటన



.. వివరాలు 6లో

## మున్సిపల్ ఎన్నికల వేళ పొలిటికల్ హీట్



06

- కాంగ్రెస్, బీఆర్ఎస్ లక్ష్యంగా బీజేపీ ధ్వజం
- పొత్తు లేకుండా కమలం జెండా ఎగురవేస్తాం
- మున్సిపల్ ఎన్నికలపై రాంచందర్ రావు ధీమా వ్యక్తం

# ముగిసిన మేడారం "మహాజాతర"



మేడారం, జనవరి 31 (తీన్మార్ న్యూస్): ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క- సారలమ్మ మహాజాతర- 2026 శనివారం రాత్రి భక్తిప్రపత్తుల మధ్య ముగిసింది. అశేష భక్తజనం వీడ్కోలు పలుకుతుండగా, వనదేవతలు తిరిగి వనప్రవేశం చేశారు. ఆదివాసీ పూజారులు గద్దెలపై ఉన్న సమ్మక్కను చిలకలగుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవిందరాజులు మరియు పగిడిద్ద రాజులను వారి వారి ఆలయాలకు రాత్రి 7:55 గంటలకు తీసుకెళ్లడంతో నాలుగు రోజుల ఆధ్యాత్మిక పర్వం ముగిసింది.



### అడుగడుగునా ఆధ్యాత్మికత:

బుధవారం సారలమ్మ రాకతో ప్రారంభమైన ఈ జాతర, శనివారం నాటి వనప్రవేశం వరకు జనజాతరను తలపించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవార్లకు తమ నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## దేశవ్యాప్తంగా ఉగ్ర ముప్పు

మొదటి పేజీ తరువాయి



కొనుగోలు చేసినట్లు సమాచారం అందినట్లు తెలిపారు. భారత్‌లోని ప్రధాన నగరాల్లో ఉన్న ఓ ప్రఖ్యాత కాఫీ చైన్‌లలో ఉగ్రదాడులకు నిందితులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. వీటి కొనుగోళ్లకు పుల్వామా దాడి కుట్రదారుడు ఉమర్ ఫరూఖ్ భార్య అఫ్రా బీబీ సాయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ, ఉత్తర్‌ప్రదేశ్, హర్యాణాల్లోని ముఖ్య నగరాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఉగ్ర దాడులకు ప్లాన్ చేశారన్నారు. దీంతో ఈ అటాక్‌లకు ప్లాన్ చేస్తున్న వారిపై, వారితో సంబంధమున్న మరికొందరు అనుమానితుల పైనా నిఘా పెట్టామన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో "తెలంగాణకు న్యాయం చేయాలి"

మొదటి పేజీ తరువాయి

ఉందన్నారు. తెలంగాణపై బడ్జెట్‌లో వివక్షత చూపిస్తే బీజేపీ ఎంపీలే బాధ్యత వహించాలని చెప్పారు. శనివారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. నేటి పౌర్ణమి తెలంగాణకు వెలుగులు తెస్తుందా..?, చీకటి ఇస్తుందా..? చూడాలని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రతిసారీ తెలంగాణకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

### తెలంగాణకు న్యాయం చేయాలి.

కనీసం ఈ బడ్జెట్‌లోనైనా తెలంగాణకు న్యాయం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటు, ఉద్యమం పట్ల ప్రధాని నరేంద్రమోదీకి వ్యతిరేకత ఉందన్నారు. రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన వంటి తెలంగాణ ప్రతిపాదనలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ విషయంపై కేంద్రానికి, బీజేపీకి చివరిసారిగా గుర్తు చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నప్పటికీ కేంద్రం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కేంద్ర విద్యాసంస్థల స్థాపనకు మోదీ ప్రభుత్వం సహకరించాలని కోరారు. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు తెలంగాణకి వస్తే తాము గౌరవంగా కలుస్తున్నామని ప్రస్తావించారు. పక్క రాష్ట్రాలకి నిధులు కేటాయిస్తే తాము తప్పు పట్టడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## ఇంటి గోడలకు నోటీసులు అంటించడం అక్రమం



హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో రెండోసారి సిట్ అధికారులు జారీ చేసిన నోటీసులపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఈ మేరకు శనివారం జూబ్లీహిల్స్ ఏసీపీకి లేఖ రాశారు. మాకు చట్ట ప్రకారం నోటీసులు ఇవ్వలేదు. నాకు ఇచ్చిన నోటీసు అక్రమం. నోటీసు ద్వారా నా గౌరవానికి భంగం కలిగించారు. ఇంటి గోడలకు నోటీసులు అంటించడం ఏంటి ఇది సరైన పద్ధతి కాదు. చట్టపరమైన అభ్యంతరాలు ఉన్నా విచారణకు సహకరిస్తా. ఈరోజు నందినగర్ నివాసంలో విచారణకు హాజరవుతా అని లేఖలో కేసీఆర్ పేర్కొన్నారు.

### ఇకనుంచి వచ్చే నోటీసులన్నీ ఎర్రవల్లికే రావాలి

65 ఏళ్లు దాటిన వారిని వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని ఈ సందర్భంగా సిట్ అధికారులకు కేసీఆర్ చేశారు. తన ప్రస్తుత నివాసం ఎర్రవల్లిలో ఉందని, అక్కడే విచారించాలని స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఏసీపీకి తనను విచారించే అధికార పరిధి లేదనీ లేఖలో కేసీఆర్ పేర్కొన్నారు. నోటీసుల జారీలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పోలీసులు ఉల్లంఘించారు. ఎన్నికల అఫిడవిట్‌లోని చిరునామాకు, సెక్షన్ 160 నోటీసులకు సంబంధం లేదు. ప్రస్తుతం నివసిస్తున్న చోటే విచారణ జరపాలని పార్లమెంట్ చట్టం చెబుతోంది. హరీష్ రావు నోటీసుల విషయంలో పోలీసులు డబుల్ స్టాండర్డ్స్ పాటిస్తున్నారు. పోలీసుల తీరు కోర్టు ధిక్కరణ కిందకే వస్తుంది. బాధ్యతాయుత పౌరుడిగా, ప్రతిపక్ష నేతగా విచారణకు సహకరిస్తా. ఫిబ్రవరి 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు సిద్ధం. నంది నగర్ నివాసంలోనే విచారణకు అందుబాటులో ఉంటా. అక్రమ పద్ధతిలో ఇచ్చిన నోటీసులను తాను విస్మరించవచ్చు. కానీ నేను ఆపని చేయడం లేదు. భవిష్యత్తులో నోటీసులన్నీ ఎర్రవల్లి చిరునామాకే పంపాలని పోలీసులకు సూచన చేస్తున్నాను. పోలీసుల చర్యలు తన వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయి' అని లేఖలో కేసీఆర్ ఆవేదన చెందారు. అంతేకాదు ఏపీ హైకోర్టులోని 'వీడీ మూర్తి' కేసు తీర్పును లేఖలో కేసీఆర్ ప్రస్తావించారు.

## హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ మహానగరం నడిబొడ్డున జరిగిన కాల్పుల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ఘటనపై నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించినట్లు తెలిపారు. కాల్పుల కేసులో హత్యాయత్నంతో పాటు రాబరీ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు భారతీయ న్యాయ సంహిత 109, 309 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు చెప్పారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా దర్యాప్తు చేపట్టినట్లు స్పష్టం చేశారు. కాల్పుల అనంతరం నిందితులు కాల్పులు జరిపి చాదర్‌ఘాట్ మీదుగా నింబోలిఅడ్డ–కాచిగూడ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ బట్టలు మార్చుకున్న అనంతరం కాలినడకన కాచిగూడ క్రాస్ రోడ్ వరకు వెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్‌ల ద్వారా ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ కేసుకు సంబంధించి అనేక సీసీటీవీ దృశ్యాలను సేకరించి సవివరంగా పరిశీలిస్తున్నట్లు సజ్జన్నార్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా టెక్నికల్ ఆధారాలను కూడా క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఇతర పోలీస్ కమిషనరేట్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిందితుల కదలికలపై సమాచారం సేకరిస్తున్నామని వెల్లడించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని హైదరాబాద్ సీపీ ధీమా వ్యక్తం చేశారు. నగర ప్రజల భద్రతే హైదరాబాద్ పోలీసుల ప్రధాన బాధ్యత అని సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు. ఈ కాల్పుల కేసుకు సంబంధించి నిందితులపై ఏవైనా సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని హైదరాబాద్ వాసులకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన నేపథ్యంలో నగరంలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేసినట్లు పోలీసులు తెలిపారు. ముఖ్య ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా పెంచినట్లు వెల్లడించారు. చెక్‌పోస్టుల ద్వారా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నగరంలో శాంతిభద్రతలు భంగం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పోలీసులు స్పష్టం చేశారు.

# మేడారం సేవలో 'అజ్ఞాత వీరులు'



**జాతర పరిశుభ్రతే లక్ష్యంగా 5 వేల మంది సైన్యం**

**నిత్యం 24 గంటల పాటు పారిశుద్ధ్య విధుల్లో సిబ్బంది**

**గద్దెల ప్రాంగణం నుండి రహదారుల వరకు**

**అడుగడుగునా క్లీనింగ్, బ్లీచింగ్ పనులు**

**నిరంతర పర్యవేక్షణలో ఎంపీడీవోలు, కార్యదర్శులు**

**వ్యాధుల నివారణకు పెద్దపీట**

కోట్లాది మంది భక్తులు తరలివచ్చే మేడారం మహాజాతరలో ఆధ్యాత్మికత ఒక ఎత్తయితే, అక్కడ పరిశుభ్రతను కాపాడటం మరో ఎత్తు. జనసముద్రం మధ్య అంటువ్యాధులు ప్రబలకుండా, భక్తులకు అసౌకర్యం కలగకుండా మున్సిపల్, పంచాయతీరాజ్ మరియు వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి. సుమారు 5 వేల మంది సిబ్బంది నిత్యం 24 గంటల పాటు పారిశుద్ధ్య విధుల్లో



ఉంటూ మేడారాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారు.

### క్షణం తీరిక లేకుండా సేవలు:

అమ్మవారి గద్దెల ప్రాంగణం, విఐపి నివాసాలు, రహదారులు మరియు వేలాదిగా ఉన్న మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడంలో సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ఈ హెల్త్ శానిటేషన్ వర్కర్లను డిపిఓలు, ఎంపీడీవోలు మరియు పంచాయతీ కార్యదర్శులు నిరంతరం సమన్వయం చేస్తున్నారు. చెత్తను సేకరించడమే కాకుండా, దానిని వేరు చేసి ప్రత్యేక ట్రాక్టర్లు మరియు ట్రాలీ ఆటోల ద్వారా తరలిస్తున్నారు.



### జాతర ముగిసినా ఆగని పని:

జాతరకు నెల రోజుల ముందు నుంచే పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని, జాతర ముగిసిన తర్వాత కూడా మేడారం అడవిని యథావిధిగా పరిశుభ్రం చేసే వరకు ఈ పనులు కొనసాగుతాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. తాగునీటి సరఫరా, విద్యుత్ మరియు వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సెక్టార్ల వారీగా విభజించబడి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పర్యవేక్షిస్తున్నారు. "అమ్మవారి సేవలో భాగంగా ఈ విధులను నిర్వహించడం ఎంతో సంతోషాన్నిస్తోంది" అని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.







## మేడారం సక్సెస్ వెనుక అలుపెరగని నాయకత్వం

# కలెక్టర్ దివాకర ఐఏఎస్

**నెలరోజులుగా అడవిలోనే మకాం**

**ప్రతి పనిని స్వయంగా పర్యవేక్షించిన వైనం**

**కలెక్టర్ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు**

**వినమ్రతతో అమ్మల ఒడిలో కలెక్టర్ దంపతులు**







ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర 'మేడారం' అశేష భక్తజన సందోహం మధ్య దిగ్విజయంగా ముగియగా.. కోట్లాది మంది భక్తులు తరలివచ్చిన ఈ మహా క్రతువు ఎక్కడా చిన్న అవాంతరం లేకుండా ప్రశాంతంగా సాగడం వెనుక ఒక అధికారి అహర్నిశల కృషి ఉంది. ఆయనే ములుగు జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర. జాతర ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాలు, అధికారుల సమన్వయం ఇలా ప్రతి అడుగులోనూ తనదైన ముద్ర వేసిన కలెక్టర్, జాతర విజయవంతమైన అనంతరం వినమ్రతతో అమ్మల సన్నిధికి చేరుకున్నారు. శనివారం జాతర ముగింపు సందర్భంగా కలెక్టర్ టి.ఎస్. దివాకర తన ధర్మపత్నితో కలిసి సమ్మక్క-సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటూనే, భక్తి భావంతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. నెలరోజుల పాటు అడవిని, కార్యాలయాన్ని ఏకం చేసి, కంటిమీద కునుకు లేకుండా పనిచేసిన ఆయన, జాతర సజావుగా సాగడంతో అమ్మవార్ల ఆశీస్సులు అందుకున్నారు.



**ప్రజల కలెక్టర్:**

ప్రముఖులు వచ్చినా, సామాన్య భక్తులు వచ్చినా వారందరికీ ఇబ్బంది కలగకుండా కలెక్టర్ చేసిన ప్రణాళికలు అద్భుతమని అటు రాజకీయ నాయకులు, ఇటు భక్తులు కొనియాడుతున్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం మరియు రవాణా వ్యవస్థపై ఆయన చూపిన చొరవ జాతర విజయానికి ప్రధాన కారణం. తన బాధ్యతను ఒక యజ్ఞంలా పూర్తి చేసి, చివరగా దైవ దర్శనం చేసుకున్న కలెక్టర్ కు సర్వత్రా అభినందనలు తెలుపుతున్నారు.









## కిక్కిరిసిన రవాణా మార్గాలు

జాతర ముగియడంతో భక్తులు తమ స్వగ్రామాలకు తిరుగు ప్రయాణమయ్యారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం భక్తులతో కిటకిటలా డుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇప్పటివరకు సుమారు 12 వేల బస్సు ట్రిప్పులను నడిపారు. మేడారం పరిసరాల్లోని టెంట్లు, గుడారాలు క్రమంగా ఖాళీ అవుతున్నాయి.

**ప్రభుత్వ ఏర్పాట్లు అమోఘం:**

మునుపెన్నడూ లేని విధంగా ప్రభుత్వం భక్తుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించింది. తాగునీరు, పారిశుధ్యం మరియు భద్రత విషయంలో కలెక్టర్ హరిచందన దాసరి, ఎస్పీ కార్యాలయాల సమన్వయంతో జాతర



ప్రశాంతంగా ముగిసింది. అమ్మవార్ల దర్శనం ముగించుకున్న భక్తులు "వన దేవతలు వనంలోకి.. మళ్లీ రెండేళ్లకు మేడారానికి" అంటూ భారమైన హృదయంతో వీడ్కోలు పలికారు.





# మేడారం మహా జాతర విజయవంతం మంత్రి సీతక్క

## భక్తుల సహకారంతో ఘనంగా జాతర : మంత్రి సీతక్క

## ఫలించిన ముందస్తు ప్రణాళికలు, అభివృద్ధి పనులు



ములుగు జిల్లా, జనవరి 31 (తీన్మార్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర ఈ ఏడాది అత్యంత ఘనంగా, చరిత్రలో నిలిచిపోయే విధంగా విజయవంతంగా ముగిసిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.దనసరి అనసూయ సీతక్క తెలిపారు. కోట్లాది మంది భక్తులు ఎలాంటి అసౌకర్యాలు ఎదుర్కోకుండా తల్లులను ప్రశాంతంగా దర్శించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం సాధించిన ముఖ్యమైన విజయంగా మంత్రి పేర్కొన్నారు. తల్లుల వన ప్రవేశం అనంతరం మేడారంలోని మీడియా సెంటర్లో మంత్రి సీతక్క మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ

జాతర నిర్వహణకు ముందే రూపొందించిన సమగ్ర ప్రణాళికలు, స్పష్టమైన వ్యూహాలు, శాఖల మధ్య సమన్వయంతో చేపట్టిన ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఫలించాయని తెలిపారు. రవాణా సౌకర్యాలు, వైద్య సేవలు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్, అగ్నిమాపక, పోలీస్ భద్రత వంటి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయడం వల్ల జాతర ఎక్కడా అంతరాయం లేకుండా సాగిందని చెప్పారు. ఈ ఏడాది జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నూతనంగా చేపట్టిన అభివృద్ధి పనులు నిలిచాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు. అమ్మవార్ల గద్దెల ప్రాంగణాలను మరింత సౌకర్యవంతంగా, శోభాయమానంగా తీర్చిదిద్దడం వల్ల భక్తులకు మెరుగైన అనుభూతి లభించిందని తెలిపారు. గద్దెల పరిసరాల్లో విస్తరణ, పాదచారులకు సౌకర్యవంతమైన మార్గాలు, శాశ్వత మౌలిక వసతులు జాతర ప్రతిష్టను మరింత పెంచాయని అన్నారు. ఈ అభివృద్ధి పనుల కారణంగా మేడారం మహాజాతరకు మరింత శోభ చేకూరిందని, సంప్రదాయం ఆధునిక సదుపాయాలు సమన్వయమై భక్తుల మనసును ఆకట్టుకున్నాయని మంత్రి తెలిపారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా చేపట్టిన ఈ పనులు మేడారం చారిత్రక ప్రాధాన్యతను మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ మహాజాతరను విజయవంతం చేయడంలో అహర్నిశలు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, స్వచ్ఛంద సేవకులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ మంత్రి సీతక్క హృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. గుడి అభివృద్ధి పనులు ప్రారంభమైన నాటి నుండి కొన్ని శక్తులు పనికట్టుకుని దుష్ప్రచారం చేశాయని, జాతర సందర్భంగా కూడా సోషల్ మీడియా వేదికగా గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశాయని, వారి ప్రచారాన్ని తిప్పి కొట్టి తల్లుల సేవలో భక్తులు తరించారని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో యుద్ధ ప్రాతిపదికన వంద రోజుల్లోనే మేడారం అభివృద్ధి పనులను పూర్తి చేశామన్నారు. మేడారం చరిత్రలో సీఎం రేవంత్ రెడ్డి పేరు చిరస్థాయిలో నిలిచిపోతుందన్నారు. మేడారం అభివృద్ధిలో కీలక భూమిక పోషించిన మంత్రివర్గ సహచరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహనం, సహకారం వల్లే మేడారం జాతర ఇంత ఘనంగా విజయవంతమైందని పేర్కొంటూ, సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సుఖ సంతోషాలు, సమృద్ధి కలగాలని మంత్రి సీతక్క ఆకాంక్షించారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ వేగవంతం చేస్తాం

## జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 31 (తీన్మార్ న్యూస్): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నిర్వహణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 60 శాతం జరిగినట్లు తెలిపారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, శాతం పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్‌లో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన వివరాలు సేకరిస్తామని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ శాతాన్ని పెంచేందుకు బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా ఫీల్డ్ విజిట్ చేసేలా ఆదేశాలు ఇస్తామని తెలిపారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను నిర్ధారించి, శాతం పెంచే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్లును వెంటనే నియమించుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మ్యాపింగ్ సమయంలో తప్పు ఎంట్రీలు, తప్పు లింకింగ్‌లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఓటర్ల సౌలభ్యం కొరకు బుక్ ఎ కాల్ సదుపాయంపై విస్తృత ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఓటరు పేరు సరైన పోలింగ్ స్టేషన్‌కు మ్యాప్ కావడం ప్రజాస్వామ్యానికి కీలకమని, అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అవగాహన పార్క్ ప్రారంభించిన మంత్రి పొన్నం

## వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలి

## విద్యార్థులకు అవగాహన కల్పించాలి



హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వం రోడ్డు భద్రతా, ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రోడ్ సేఫ్టీ మాసం (జనవరి 1 నుంచి 31) ముగింపు సందర్భంగా శనివారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ అలియా మోడల్ హై స్కూల్‌లో ట్రాఫిక్ అవగాహన పార్క్‌ను ప్రారంభించారు. ఎస్ డి ఎఫ్ ఫండ్స్ అలాగే యునిసెఫ్ సంయుక్త సహకారంతో రూ.14 లక్షల వ్యయంతో అభివృద్ధి చేపట్టిన పార్క్, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తొలి ట్రాఫిక్ అవేర్నెస్ పిల్లల పార్క్‌గా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రత అనేది సమాజం మొత్తం బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా ప్రతిరోజూ సగటున 20 మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, ట్రాఫిక్ భద్రతను పాఠశాల స్థాయి నుంచే ఒక సక్రమ విద్యా అంశంగా ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు నిర్వహించిన ప్రత్యక్ష ప్రదర్శనలను ఆయన పరిశీలించి పిల్లలను అభినందించారు. అనంతరం విద్యార్థులు మరియు హాజరైన వారితో రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ సర్టిఫికేషన్, ప్రతిజ్ఞ విధానాన్ని ట్రాన్స్‌పోర్ట్ శాఖ అమలు చేయనుందని, ఇదే తరహా ట్రాఫిక్ అవగాహన పార్కులను ఇతర పాఠశాలల్లో కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి వాహనదారులు హెల్మెట్ ను తప్పక వాడాలని ఇతరులకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు. ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 7,000 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారని, ఇందులో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు మరియు వృద్ధ వయస్సు గలవారు అధికంగా ఉన్నారని తెలిపారు. ద్విచక్ర వాహనాలకు రక్షణ కు తప్పక హెల్మెట్ వాడడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రోడ్ సేఫ్టీ మాసం సందర్భంగా 64 ప్రభుత్వ, 117 ప్రైవేట్ పాఠశాలలు కలిపి మొత్తం 181 పాఠశాలల్లో 24,648 మంది విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఏడాది పొడవునా అవగాహన కొనసాగితే ప్రమాద మృతుల్లో గణనీయమైన తగ్గుదల సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ, ట్రాఫిక్ అవగాహన పార్క్ ఒక లివింగ్ క్లాస్‌రూమ్ లా పనిచేస్తుందని, పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటలు, అనుకరణల ద్వారా రోడ్డు సూచికలు, పాదచారి ప్రవర్తన, సైక్లింగ్ క్రమశిక్షణ, హెల్మెట్ భద్రత వంటి అంశాలను పిల్లలు ప్రాక్టికల్‌గా నేర్చుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. హైదరాబాద్ అధిక ప్రమాద ప్రాంతంగా ఉన్న నేపథ్యంలో, నగరాన్ని ఆదర్శ రోడ్డు-సురక్షిత నగరంగా తీర్చిదిద్దేందుకు సమిష్టి బాధ్యత అవసరమని పిలుపునిచ్చారు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) జోయెల్ డేవిస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలు కుటుంబాలపై తీవ్ర దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని, ముఖ్యంగా కుటుంబ ఆదాయాధారం కోల్పోతే ఆర్థిక ఇబ్బందులు, పిల్లల విద్యలో అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. తండ్రులు, తల్లులు మరియు తమకూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలంటూ కుటుంబ సభ్యులను ఒప్పించేలా విద్యార్థులు సేఫ్టీ అంబాసిడర్లుగా మారాలని కోరారు. ఈ ట్రాఫిక్ అవగాహన పార్క్‌లో చిన్న పరిమాణ ఆస్ఫాల్ట్ రోడ్లు, సరైన లేన్ మార్కింగ్‌లు, జీబ్రా క్రాసింగ్‌లు, పనిచేసే ట్రాఫిక్ సిగ్నల్స్ మరియు సంపూర్ణ రోడ్డు సూచికలు ఏర్పాటు చేయబడ్డాయి. పిల్లలు నియంత్రిత వాతావరణంలో నగర ట్రాఫిక్ క్రమశిక్షణను ప్రాక్టికల్‌గా నేర్చుకునేలా రూపొందించబడిన ఈ కార్యక్రమం, అనుభవాత్మక మరియు ఇంటరాక్టివ్ విద్య ద్వారా రోడ్డు క్రమశిక్షణను అలవర్చించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమానికి యునిసెఫ్ ప్రతినిధులు డా. జెలాలెం, డా. శ్రీధర్, జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్లు రమేష్, చంద్రశేఖర్ గౌడ్, జిల్లా రవాణా అధికారి పురుషోత్తం రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, కార్పొరేటర్ సురేఖ, రాష్ట్ర రవాణా అథారిటీ సభ్యుడు నవీన్, హైదరాబాద్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యుడు సురేష్, ట్రాన్స్‌పోర్ట్, విద్య, ట్రాఫిక్ పోలీస్ శాఖల అధికారులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులు ఈశ్వర్ ని పరామర్శించిన సత్యవతి రాథోడ్



ములుగు, జనవరి 31 (తీన్మార్ న్యూస్): ములుగు మాజీ జెడ్పిటిసి సకినాల భవాని భర్త ఈశ్వర్, శుక్రవారం మేడారం వనదేవతల దర్శనానికి వెళ్లి గుడి ప్రాంగణంలో గాయపడగా,నేడు వరంగల్ శాంతినగర్ లో ఈశ్వర్ ని పరామర్శించిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. కార్యక్రమంలో పాల్గొన్న ములుగు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపకరణాలకు దివ్యాంగుల నుంచి దరఖాస్తుల గడువు పెంపు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 31 (తీన్మార్ న్యూస్):లి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అర్హత కలిగిన దివ్యాంగులు ఉపకరణాల కోసం 10.02.2026వ తేదీ వరకు గడువు పొడగించినట్లు జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి మల్లేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు.

## జిల్లాకి కేటాయింపు చేసిన పరికరాలు

మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు -08, హైబ్రిడ్ వీల్ ఛైర్లు -01, ల్యాప్ టాప్ లు -- 04, చేతి కర్రలు -- 13, వీల్ చైర్ల- 03, ట్రై సైకిళ్లు- 03, స్మార్ట్ కేన్స్ -- 06

తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు, వయో వృద్ధులు,ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ/తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా ఉపకరణాలు మంజూరు చేస్తారని చెప్పారు. అర్హత గల దివ్యాంగులు 10.02.2026 వ తేదీ లోపు https:/tgobmms.cgg.gov.in వెబ్ సైట్లో ధరఖాస్తులు చేసుకోవాలని, సందేహాల నివృత్తి కోసం హెల్ప్ లైన్ నెంబర్ 155326 లో కానీ లేదా 9652311804 లో సంప్రదించగలరు అని సూచించారు.

# మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన సాధారణ పరిశీలకులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, జనవరి 31 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఫణీంద్ర రెడ్డి శనివారం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా, జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. అర్హత గల నామినేషన్లను మాత్రమే చెల్లుబాటు చేయాలని, ఎటువంటి పొరపాట్లకు అవకాశం లేకుండా ప్రతి నామినేషన్‌ను నిశితంగా పరిశీలించాలని సూచించారు. అలాగే, చెల్లుబాటు అయిన అభ్యర్థుల జాబితాను తక్షణమే ప్రజలకు తెలిసే విధంగా మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డులో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రహదారి మాసోత్సవం ముగింపు వేడుకలు






మహదేవపూర్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): శనివారం మహదేవపూర్ మండలంలోని గ్రీన్ ఉడ్ పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ రహదారి మాసోత్సవం ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎఎస్పీ నరేష్ కుమార్ మరియు జిల్లా రవాణా శాఖ అధికారి మహమ్మద్ సంధాని విద్యార్థులను ఉద్దేశించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని తెలిపారు. రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. విద్యార్థులు రోడ్డు భద్రతకు సంబంధించిన అంశాలను కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా తెలియజేసి సమాజంలో అవగాహన పెంచే బాధ్యత తీసుకుని రహదారి ప్రమాదాలు నివారణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, ఐఎంవిఐలు సుందర్ లాల్, శ్రీనివాస్, ఐరాడ్ డిపిఎం లక్ష్మణ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క తల్లులను దర్శించుకున్న చల్లా దంపతులు



హనుమకొండ జిల్లా, జనవరి 31 (తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ శ్రీ సమ్మక్క-సారలమ్మ మహా జాతర సందర్భంగా శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను కుటుంబసమేతంగా వెళ్ళి దర్శించుకొన్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టశ్వర్యాలతో,ఉండాలని దీవించండి అని అమ్మవార్లను మనస్పూర్తిగా కోరుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేయులో లైబ్రరీ సమస్యలు పరిష్కరించాలి

**ఏబిఎస్ఎఫ్ కెయూ ఇంచార్జీ అర్షం చరణ్ రాజ్**



హనుమకొండ కేయు, జనవరి 31 (తీన్మార్ న్యూస్): లైబ్రరీ వద్ద నూతనంగా నిర్మిస్తున్న వాష్రూమ్స్ త్వరగా పూర్తి చేయాలని లైబ్రరీ అధికారిని రాధికరాణికి ఏబిఎస్ఎఫ్ డిఎస్యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పనులను పరిశీలించి సక్రమంగా త్వరగా పూర్తి చేయాలని మేస్త్రీలతో మాట్లాడటం జరిగింది లైబ్రరీలో చదువుతున్న విద్యార్థులకు వాష్ రూమ్స్ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారనీ చరణ్ రాజ్ అన్నారు విద్యార్థుల సమస్యలు పరిస్కారించకపోతె పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని చరణ్ రాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏభిఎస్ఎఫ్ కెయూ ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్ రాజ్ చరణ్ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ ఇంచార్జ్ చింతరాజు సాయి ప్రసన్న విజయ్ నందు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 4వ బెటాలియన్లో ఘనంగా పదవీ విరమణ కార్యక్రమం



మామునూరు, జనవరి 31 (తీన్మార్ న్యూస్): మామనూర్ నాలుగు బెటాలియన్ లో శనివారం బెటాలియన్ నందు పి. శ్రీనివాస రావు, అసిస్టెంట్ కమాండెంట్, యం.ఎ. అజీజ్ , ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా కమాండెంట్ డి.శివప్రసాద్ రెడ్డి హాజరు అయ్యి పదవీ విరమణ పొందుతున్న అసిస్టెంట్ కమాండెంట్ శ్రీనివాసరావు, ఎఆర్ఎస్ఐ అజీజ్ లకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా గౌరవ కమాండెంట్ శ్రీ డి.శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసరావు ఆర్ఎస్సై గా భర్తీ అయి అచ్చలంచెలుగా ఎదిగి అసిస్టెంట్ కమాండెంట్ స్థాయికి వచ్చారని, పోలీస్ శాఖలో ఇంటెలిజెన్స్, గ్రేహౌండ్స్, 1,12, 17 వ బేటాలియాన్లలో విధులు నిర్వర్తించారని మూడున్నర దశబ్దాల సుధీర్ఘ కాలం పోలీసు శాఖలో విధులు నిర్వర్తించారని, అలాగే అజీజ్ కానిస్టేబుల్ గా భర్తీ అయి అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందారని, తమ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్స్ లేకుండా పదవీ విరమణ పొదుతున్నారని తెలియజేసారు. పదవీ విరమణ తర్వాత తమ కుటుంబంతో సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని తెలపడం జరిగింది. వారికి రావాల్సిన సిసిఎస్ నగదు మొత్తాన్ని చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ కృష్ణప్రసాద్, వీరన్న రిజర్వు ఇన్స్పెక్టర్స్ రాజు,విజయ్,కార్తీక్, రవి,పురుషోత్తం రెడ్డి, రాజ్ కుమార్,కృష్ణ, అధికారులు మరియు బెటాలియన్, యూనిట్ హాస్పిటల్ సిబ్బంది, మినిస్ట్రియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీపై హైడ్రా ఉక్కుపాదం

**వ్యాపారులకు నెల రోజులు గడువు**

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**నాంపల్లి ప్రమాదమే గుణపాఠం**

**సెల్లార్లను గోదాములుగా మారిస్తే ఉపేక్షించేది లేదు**








హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లోని నాంపల్లిలో ఇటీవల జరిగిన ఫర్నిచర్ షాపు అగ్నిప్రమాదాన్ని సీరియస్ గా తీసుకుంది హైడ్రా. ఈ క్రమంలో పలు ఫర్నిచర్ షాపులపై మెరుపు దాడులు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన పలు షాపులను సీజ్ చేశారు అధికారులు. శనివారం జీహెచ్ఎంసీ, ఫైర్, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి వ్యాపార సంఘాలతో కీలక సమావేశం నిర్వహించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఈ సమావేశంలో షాపుల యజమానులకు కీలక ఆదేశాలు జారీ చేశారు కమిషనర్ రంగనాథ్. ఫైర్ సేఫ్టీ నిబంధనలపై నెల రోజుల పాటు అవహగానా కార్యక్రమాలు నిర్వహిస్తామని నెల రోజుల తర్వాత కఠిన తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు. నెలరోజుల్లోపు అందరూ ఫైర్ సేఫ్టీ నిబంధనలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ ఉల్లంఘనలపై షాపుల సీజ్ కార్యక్రమానికి తాత్కాలిక విరామం ఇచ్చామని వ్యాపార సంఘాల విజ్ఞప్తితో నెల గడువు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇటీవల సీజ్ చేసిన 9 షాపుల నుంచి అఫిడవిట్లు తీసుకుని అనుమతిస్తామని అన్నారు. భవిష్యత్తులో తప్పులు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు కమిషనర్ రంగనాథ్. పాతబస్తీ, బేగంబజార్, ట్రూప్ బజార్, మదీన సెంటర్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కరపత్రాల ద్వారా ఫైర్ సేఫ్టీ నిబంధనల ప్రచారం చేయాలని అన్నారు. వ్యాపార సముదాయాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని అగ్ని ప్రమాదాల వీడియోల ప్రదర్శనతో ప్రమాదాలపై అవగాహన పెంచాలని అన్నారు రంగనాథ్. సెల్లార్లను గోదాములుగా మార్చవద్దని సెల్లార్లలో స్టాక్, గ్రిల్స్, తాళాలు ప్రమాదకరమని హెచ్చరించారు. నాంపల్లి ఘటనలో సెల్లార్ కారణంగానే ప్రాణ నష్టం సంభవించిందని సెల్లార్లను వాహనాల పార్కింగ్‌కు మాత్రమే వినియోగించాలన్న సూచించారు. ఆటోమేటిక్ వాటర్ స్ప్రింక్లర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని స్మోక్ డిటెక్టర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల నిర్వహణపై దృష్టి పెట్టాలని అన్నారు. నాణ్యమైన విద్యుత్ వైర్లను వినియోగించాలని సూచించారు. విద్యుత్ సామర్థ్యానికి మించి వినియోగిస్తే ప్రమాదాల జరుగుతాయని అన్నారు. పవర్ ప్యానెల్స్ దగ్గర అగ్ని వ్యాప్తి నివారణ చర్యలు అవసరమని విద్యుత్ లైట్లు, వైర్లకు దగ్గరగా మండే వస్తువులు ఉంచొద్దని సూచించారు. కింద షాపులు, పై నివాసాలున్న భవనాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏసీలు, ఛార్జింగ్ పాయింట్లతో విద్యుత్ లోడ్ పెరుగుతుందని అన్నారు. మదీన, బేగంబజార్ ప్రాంతాల్లో ఫైర్ ఇంజన్లకు మార్గం కల్పించాలని సెల్లార్లలో వాచ్మెన్ కుటుంబాలు, క్యాంటీన్లు వద్దని స్పష్టం చేశారు.

## రామ్‌సర్ జాబితాలో మరో రెండు చిత్తడి నేలలు

**పర్యావరణ పరిరక్షణలో కీలక మైలురాయి**

**పాట్నా పక్షుల అభయారణ్యం, చారి-ధండ్‌లకు గుర్తింపు**



న్యూ ఢిల్లీ, జనవరి 31 (తీన్మార్ న్యూస్): భారతదేశ రామ్‌సర్ నెట్‌వర్క్‌కు రెండు కొత్త చిత్తడి నేలలను జోడిస్తున్నట్లు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రి భూపేందర్ యాదవ్ ప్రకటించారు. అవి ఉత్తరప్రదేశ్‌లోని ఎటా జిల్లాలోని పాట్నా పక్షుల అభయారణ్యం మరియు గుజరాత్‌లోని కచ్ జిల్లాలోని చారి-ధండ్. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, భారతదేశ రామ్‌సర్ నెట్‌వర్క్ 276 శాతానికి పైగా విస్తరించిందని, 2014లో 26 ప్రదేశాల నుండి ప్రస్తుతం 98 ప్రదేశాలకు విస్తరించిందని శ్రీ యాదవ్ హైలైట్ చేశారు.

పర్యావరణాన్ని పరిరక్షించడంలో మరియు దాని చిత్తడి నేలలను పరిరక్షించడంలో భారతదేశం యొక్క బలమైన నిబద్ధతను అంతర్జాతీయ గుర్తింపు ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. రెండు చిత్తడి నేలలు వందలాది వలస మరియు నివాస పక్షి జాతులకు ఆవాసాలను అందిస్తున్నాయని మంత్రి తెలియజేశారు. ఈ ప్రాంతాలు అంతరించిపోతున్న పక్షులతో పాటు చింకారా, తోడేళ్ళు, కారకల్, ఎడారి పిల్లులు మరియు ఎడారి నక్కలు వంటి వన్యప్రాణులకు కూడా నిలయంగా ఉన్నాయి.

1971లో ఇరాన్‌లోని రామ్‌సర్‌లో సంతకం చేయబడిన రామ్‌సర్ కన్వెన్షన్ అని పిలువబడే తడి భూములపై ఒప్పందంలో భారతదేశం కూడా ఒకటి. భారతదేశం ఫిబ్రవరి 1, 1982న ఈ సదస్సుపై సంతకం చేసింది. అంతర్జాతీయంగా ఆమోదించబడిన చట్రాల ప్రకారం పరిరక్షణ మరియు నిర్వహణ పట్ల దేశం యొక్క నిబద్ధతకు ఇవి నమూనా ఉదాహరణలుగా ఉపయోగపడతాయి కాబట్టి ఈ ప్రదేశాలు ముఖ్యమైనవి.



## తరగతి గది నుంచే భావి భారత నాయకత్వం

**ఐవిజన్ యూత్ పార్లమెంట్ వేదికగా గవర్నర్ పిలుపు**

హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): విద్యార్థులే భావి భారత నాయకులని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు దేశం, రాష్ట్ర భవిష్యత్ దిశను నిర్ణయించే అత్యున్నత ప్రజాస్వామ్య సంస్థలని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా అనుభవాత్మక విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు రూపొందించిన వైట్ పేపర్ను ఆయన భవిష్యత్తు కోసం ప్రస్తుత తరగతి ఆశలు ప్రతిబింబించే ఆకాంక్ష పత్రంగా అభివర్ణించారు. విద్యార్థులు రూపొందించిన ఈ వైట్ పేపర్‌లో సమకాలీన పరిపాలన, అభివృద్ధి అంశాలు ప్రతిబింబించాయని, బాలికల విశేష భాగస్వామ్యం ప్రశంసనీమన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ బీజేఆర్ భవన్‌లో పాఠశాల విద్యార్థుల కోసం రూపొందించిన సృజనాత్మక, వినూత్న పౌర విద్యా కార్యక్రమం ఐవిజన్ యూత్ పార్లమెంట్ 2025 గ్రాండ్ ఫినాలే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి హైదరాబాద్‌లోని బంజారా హిల్స్, బీజేఆర్ భవన్‌లో ఘనంగా జరిగింది.

**విద్యార్థులకు పురస్కారాలు, సర్టిఫికెట్లు ప్రధానం**

ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మార్గదర్శకత్వంలో నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంతో పాటు రాజకీయాల నాణ్యతను మెరుగుపరచడానికి యువత పాత్ర అత్యవసరమని అన్నారు. విద్యార్థి రాజకీయాల నుండి ప్రజా జీవితానికి తన ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ యువత ప్రజాస్వామ్య సంస్థలతో అనుసంధానం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యూత్ పార్లమెంట్, మాక్ అసెంబ్లీ, మోడల్ యునైటెడ్ నేషన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించగా ఇవి విద్యార్థులకు శాసనసభల పనితీరు, ప్రజా విధానం, పరిపాలనపై ఆచరణాత్మక అవగాహన కల్పిస్తాయని, బాధ్యతాయుతమైన భవిష్యత్ నాయకత్వాన్ని పెంపొందిస్తాయని మంత్రి పొన్నం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు.

**2వేల మందికి పైగా విద్యార్థులు?**

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ ఐవిజన్ యూత్ పార్లమెంట్ పఠన పద్ధతులను దాటి తరగతి గదులను ప్రజాస్వామ్యానికి జీవంతమైన ప్రయోగశాలలుగా మార్చే లక్ష్యంతో రూపొందించబడిందని తెలిపారు. విద్యార్థులు ఆలోచించడం, ప్రశ్నించడం, చర్చించడం, సహకరించడం, నాయకత్వం వహించడం వంటి నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యమని అన్నారు. 6వ తరగతి నుండి నుండి ఇంటర్ ఫస్ట ఇయర్ తరగతుల విద్యార్థుల కోసం రూపొందించిన ఈ కార్యక్రమం జాతీయ విద్యా విధానం, సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్‌కు అనుగుణంగా, హైదరాబాద్ జిల్లాలోని 183 ప్రభుత్వ పాఠశాలలు, 50కి పైగా ప్రైవేట్ సంస్థలను కవర్ చేసింది. 2వేల మందికి పైగా విద్యార్థులు పాఠశాల, మండల స్థాయిల్లో పాల్గొనగా, 183 మంది విద్యార్థులు జిల్లా స్థాయి ఫినాలేకు ఎంపికయ్యారు.

## హైదరాబాద్‌లో మెగా అగ్రి షో

**ఫిబ్రవరి 20 నుంచి అతిపెద్ద వ్యవసాయ ప్రదర్శన**

**500కు పైగా దేశీ, విదేశీ సంస్థల స్టాళ్లు**

**ఒకే చోట విత్తనాలు, ఎరువులు, డ్రిప్ పరికరాల లభ్యత**



హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): రైతుల కోసం మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో అగ్రి షో పేరుతో అతి పెద్ద వ్యవసాయ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు రైతుబడి సంస్థ నిర్వాహకులు రాజేందర్ రెడ్డి శనివారం ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 20, 21, 22 తేదీల్లో మూడు రోజుల పాటు ట్యాంక్ బండ్ దిగువన ఉన్న ఎన్టీఆర్ స్టేడియంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజుల్లో లక్ష మంది రైతులు హాజరవుతారనే అంచనాతో ఏర్పాట్లు చేపడుతున్నామని అన్నారు. దేశ, విదేశాలకు చెందిన నూతన వ్యవసాయ సాంకేతికతను వివరించేందుకు 500 కు పైగా కంపెనీలు ఈ ప్రదర్శనలో స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని చెప్పారు. నూతన యంత్రాలు, ఏఐ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, విత్తనాలు, మొక్కలు, ఎరువులు, డ్రిప్ పరికరాల వంటివి ఎన్నో ప్రదర్శనకు వస్తాయన్నారు. మూడు రోజుల్లో పలు అంశాలపై సదస్సులు సైతం జరుగుతాయని వివరించారు. సందర్శకులు ముందుగానే షషష.తీఝొస్త్రతీఱంష్ట్రశీష.ఎశీఎ వెబ్ సైట్ ద్వారా టిక్కెట్ బుక్ చేసుకోవచ్చని, అలా చేసుకోలేని వాళ్లు నేరుగా రావచ్చునన్నారు.

# హార్వర్డ్‌లో విద్యార్థిగా మారిన ముఖ్యమంత్రి

మొదటి పేజీ తరువాయి

ఆసక్తికరంగా మారాయి. అమెరికాలోని ప్రతిష్టాత్మక హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన దిగ్విజయంగా ముగిసింది. లీడర్‌షిప్ ఇన్ ది 21స్ట్ సెంచరీ అనే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌ను పూర్తి చేసిన సీఎం, చివరి రోజున హార్వర్డ్, ఎంఐటీ, కొలంబియా యూనివర్సిటీలకు చెందిన భారతీయ విద్యార్థులతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు.

### విద్యార్థులతో ముఖాముఖి

నాయకత్వంపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఎం తనదైన శైలిలో సమాధానమిచ్చారు. మీకు నాయకత్వ పాఠాలు చెప్పడానికి ఇక్కడ ప్రొఫెసర్లే ఉత్తమ గురువులు. నేను కేవలం నా అనుభవాలను పంచుకోవడానికి వచ్చాను. బోధన కంటే సంభాషణ ద్వారానే ఎక్కువ నేర్చుకోవచ్చు' అని సీఎం స్పష్టం చేశారు. భారతదేశం, తెలంగాణ భవిష్యత్తుపై తాను చాలా ఆశాజనకంగా ఉన్నానని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మన దేశం కీలక పాత్ర పోషించబోతోందని సీఎం రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

### తెలంగాణ రైజింగ్ 2047' విజన్

సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మక 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్‌ను విద్యార్థులకు వివరించారు. 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ ఎదగడమే లక్ష్యమని వివరించారు. పర్యావరణ పరిరక్షణతో కూడిన పారిశ్రామికాభివృద్ధి, రైతులకు భరోసా, మహిళా సాధికారత అంశాలపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సీఎం వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు. హార్వర్డ్ వంటి అంతర్జాతీయ వేదికలపై చదువుతున్న విద్యార్థులు తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. 'హైదరాబాద్, తెలంగాణ అభివృద్ధికి మీ నైపుణ్యాన్ని ఉపయోగించండి. మన రాష్ట్ర అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పే బ్రాండ్ అంబాసిడర్లుగా మీరు మారాలి' అని కోరారు. సీఎం విజన్‌కు ప్రభావితమైన విద్యార్థులు, తాము కచ్చితంగా తెలంగాణ అభివృద్ధి, స్టార్టప్ రంగానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### విద్యా ప్రమాణాల పెంపుపై చర్చలు

క్లాసుల విరామ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి హార్వర్డ్ వైస్ ప్రొవోస్ట్ ప్రొఫెసర్ డస్టిన్ టిన్స్‌లీ, కెన్నెడీ స్కూల్ డీన్ జెరెమీ వైన్‌స్టెయిన్‌లతో సమావేశమయ్యారు. తెలంగాణలోని విద్యాసంస్థల్లో అంతర్జాతీయ ప్రమాణాలను తీసుకురావడానికి హార్వర్డ్ సహకారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# ఫోన్ ట్యాపింగ్ సెగ

మొదటి పేజీ తరువాయి

నివాసంలో సిట్ విచారణకు హాజరవుతానని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని ఆరోపిస్తూ ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా భారీ నిరసనలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈ నోటీసులు జారీ చేశారని మండిపడ్డ కేటీఆర్, ప్రభుత్వ తీరును నిరసిస్తూ రాష్ట్రంలోని 12 వేలకు పైగా గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ప్రతి మున్సిపల్ వార్డు, నియోజకవర్గ కేంద్రాల్లో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలు నిర్వహించాలని, నల్ల జెండాలతో నిరసన తెలపాలని కేటీఆర్ సూచించారు. అలాగే నగరాలు, పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో ధర్నాలు, రాస్తారోకోల ద్వారా ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ ఆందోళనల్లో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు. ఇతర బీఆర్ఎస్ సీనియర్ నేతలు ప్రత్యక్షంగా పాల్గొని విజయవంతం చేయాలని కేటీఆర్ సూచించారు. అలాగే ఈ నిరసన కార్యక్రమాలన్నీ అత్యంత శాంతియుతంగా జరగాలని, ఎక్కడ పోలీసులతో ఘర్షణలకు దిగవద్దని పార్టీ శ్రేణులకు కేటీఆర్ స్పష్టమైన సూచనలు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను గట్టిగా వినిపించాలని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ విచారణకు అంగీకరించిన తరుణంలోనే పార్టీ క్యాడర్ ఈ స్థాయిలో రోడ్లపైకి రానుండటంతో ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఉద్రిక్తత నెలకొనే అవకాశం ఉంది.

# మున్సిపల్ ఎన్నికల వేళ పొలిటికల్ హీట్

హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): మున్సిపల్ ఎన్నికల వేళ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే దారిలో నడుస్తున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ చేసిన స్కామ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తోందని అన్నారు. హోంశాఖ, విద్యాశాఖ, మున్సిపల్ శాఖల మంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. పరిపాలన గాలికి వదిలి విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ క్రమంగా కనుమరుగు అవుతుందని అన్నారు. సార్ లేరు సర్కార్ లేదు. కారు లేదు అని ఎద్దేవా చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి బీజేపీ అభ్యర్థులను ఓడించేందుకు పనిచేస్తున్నారని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు.

ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోనూ మా పార్టీ బలంగా ఉందని అన్నారు. ఒంటరిగానే పోటీ చేస్తామని కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో 7 నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాలకు ఫిబ్రవరి 11న జరగనున్న ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. ఎవరికి వారు తమ పార్టీ అభ్యర్థులను విజయ తీరాలకు చేర్చేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి.

# నేడు పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ 2026-27

ఆరోగ్య రంగం, ఎంఎస్ఎంఈ, వాణిజ్యం మరియు సేవలు, పరిశ్రమ, ఆర్థికవేత్తలు, ఆర్థిక రంగం మరియు మూలధన మార్కెట్ల నుండి నిపుణులు మరియు ప్రతినిధులతో సహా అనేక మంది వాటాదారులతో బడ్జెట్ ముందు సంప్రదింపుల సమావేశాలు నిర్వహించారు. వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ వ్యవసాయం మరియు గ్రామీణాభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై విస్తృతమైన ముందస్తు బడ్జెట్ సంప్రదింపులు జరిపారు మరియు సూచనల నివేదికను ఆర్థిక మంత్రికి సమర్పించారు. 2019లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి, సీతారామన్ వరుసగా తొమ్మిదవ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఆమె తన బడ్జెట్ ప్రసంగంలో, వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ ఆదాయ మరియు వ్యయ ప్రణాళికలను వివరిస్తారు. వృద్ధి, ఉపాధి కల్పన మరియు ఆర్థిక స్థిరత్వంపై దృష్టి సారించి, రాబోయే సంవత్సరానికి ప్రభుత్వ ఆర్థిక ప్రణాళికను బడ్జెట్ వివరిస్తుందని భావిస్తున్నారు. బడ్జెట్ తయారీ సమయంలో, యువతతో సహా పౌరుల నుండి వివిధ వేదికల ద్వారా వివిధ ఇన్‌పుట్‌లను కోరడం జరిగింది, ఇవి రాబోయే కేంద్ర బడ్జెట్ 2026-27లో ప్రతిబింబిస్తాయి. పార్లమెంటులో బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తర్వాత బడ్జెట్ పత్రాలు కేంద్ర బడ్జెట్ మొబైల్ యాప్ మరియు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.

# ముగిసిన జీహెచ్ఎంసీ "పాలక మండలి చివరి అంకం"

## రూ. 11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం

## అప్పుల కుప్పపై కాంగ్రెస్ విమర్శలు

## బీఆర్ఎస్ నిరసనలతో హోరెత్తిన చివరి సమావేశం



హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పాలక మండలి పదవీకాలం ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఈ నేపథ్యంలో శనివారం చివరి కౌన్సిల్ సమావేశంఈ సమావేశంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రూ.11,460 కోట్ల బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సమావేశంలో వివిధ పార్టీల కార్పొరేటర్ల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కేసీఆర్ హయాంలో జీహెచ్ఎంసీ అప్పుల పాలైందని, అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ కార్పొరేటర్లు ఆరోపించారు. దీనికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ఆందోళన చేశారు. అయితే మేయర్ గద్వాల విజయలక్ష్మి నచ్చచెప్పడంతో ఇరు పార్టీల కార్పొరేటర్లు సర్దుమణిగారు. అనంతరం 2026-27 బడ్జెట్‌కు కౌన్సిల్ ఆమోద ముద్ర వేసింది.

### బడ్జెట్ వివరాలు:

- జీహెచ్ఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చిన ఆదాయం : రూ.6,441కోట్లు
- జీహెచ్ఎంసీ ఖర్చు : రూ.4,057 కోట్లు
- రెవెన్యూ మిగులు : రూ.2,384 కోట్లు
- జీహెచ్ఎంసీ రెవెన్యూ గ్రాంట్స్ : రూ.400 కోట్లు
- కొత్తగా విలీనమైన మున్సిపాలిటీల కోసం కేటాయింపులు: రూ.2,260 కోట్లు
- విలీనమైన 27 మున్సిపాలిటీల నుంచి వచ్చిన రెవెన్యూ : రూ.1,860 కోట్లు

### నా బాధ్యత మరువను:

మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ 'ఇది మా చివరి సమావేశం. భావోద్వేగంతో కూడుకున్నది. ప్రతి నిర్ణయం వెనుక మీ బాధ్యత కనిపించింది. ఉద్యోగులు, సిబ్బంది సమర్థవంతంగా పని చేశారు. నగర అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది. అంతా కలిసికట్టుగా పని చేశారు. ప్రజలకు మెరుగైన సేవల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాం. జాతీయ స్థాయిలో అవార్డులు, రివార్డులు లభించాయి. పదవి ముగిసినా నా బాధ్యత మరువను. నగరం మరింతగా అభివృద్ధి చెందేందుకు నా వంతు కృషి చేస్తాను' అని విజయలక్ష్మి వెల్లడించారు. జరిగింది.

# ఐపీఎస్ అసోసియేషన్ "వర్సెస్ పాడి కౌశిక్ రెడ్డి"

## సవాల్ ప్రతిసవాల్‌తో ముదిరిన వివాదం

## నేను మత మార్పిడి వ్యాఖ్యలు చేయలేదు

## నిరూపిస్తే రాజీనామా చేస్తా

## లేదంటే ఐపీఎస్ అధికారులే క్షమాపణ చెప్పాలని డిమాండ్






హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చాలెంజ్ విసిరారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ఇతర మతాల వారిని తమ మతంలోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారని తాను అనలేదని ఒక వేళ అలా అన్నట్లు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. అలా నిరూపించని పక్షంలో లేదంటే ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ నాయకులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకుంటే ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేస్తానని హెచ్చరించారు. తెలంగాణ ఐపీఎస్ అసోసియేషన్ చేసిన ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. ఈ మేరకు కౌశిక్ రెడ్డి శనివారం ఓ వీడియోను రిలీజ్ చేశారు.



### కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన సంఘాలు:

వీణవంక సమ్మక్క జాతరలో పాడి కౌశిక్ రెడ్డి ఆయన భార్య, కుమార్తెతో కలిసి మొక్కులు చెల్లించుకునేందుకు వెళ్లిన సమయంలో పోలీసులతో వివాదం చోటు చేసుకుంది. ఈ సందర్భంగా కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలంపై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఐపీఎస్, ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శులు సిక్రమ్ సింగ్ మాన్, జయేశ్ రంజన్ వేర్వేరు ప్రకటనల ద్వారా ఖండించారు. కౌశిక్ రెడ్డి దురుద్దేశపూరితంగా నిరాధారంగా గౌస్ ఆలంపై ఆరోపణలు చేశారని పోలీస్ అధికారులు చట్టబద్ధమైన విధులు నిర్వహిస్తున్న సమయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా ఆయన మతాన్ని కౌశిక్ రెడ్డి ప్రస్తావించారని ఐపీఎస్ అసోసియేషన్ తన లేఖలో పేర్కొంది. గౌష్ ఆలం ఇతర మతాల వారిని తమ మతంలోకి మార్చడానికి ప్రయత్నిస్తున్నారని కౌశిక్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేశారని అందువల్ల ఆయనపై చర్యలు తీసుకోవాలని శాసనసభ అధికారులను కోరారు. ఐపీఎస్ అధికారుల సంఘం చేసిన ఆరోపణలపై శనివారం కౌశిక్ రెడ్డి స్పందిస్తూ వారికి సవాల్ విసిరారు.

# ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సర్వం సిద్ధం




హైదరాబాద్, జనవరి 31 (తీన్మార్ న్యూస్): తెలంగాణ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసింది. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య మీడియా సమావేశంలో పరీక్షల షెడ్యూల్, ఇన్విజిలేషన్ కొత్తగా ప్రవేశపెట్టిన నిబంధనలను వివరించారు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు.

### 1440 కేంద్రాల ఏర్పాటు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1440 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్పెల్ 1, స్పెల్2గా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. 2,74,007 మంది ఎంపీసీ విద్యార్థులు, 1, 33,415 మంది బైపీసీ విద్యార్థులు, 1,18,770 మంది వొకేషనల్ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయని చెప్పారు. పరీక్షల కోసం 7,559 అధికారులను నియమించినట్లు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య స్పష్టం చేశారు.

### ల్యాబ్ ఎక్విప్‌మెంట్, పరికరాలు సిద్ధం

ఇంటర్ పరీక్షలకు కలెక్టర్లు సహకరిస్తున్నారని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ల్యాబ్ ఎక్విప్‌మెంట్, పరికరాలు సిద్ధం చేశామని వివరించారు. సీఎం ఆదేశానుసారం గతంలో ఎదుర్కొన్న ఇబ్బందులు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. 7,599 మందికి ఇన్విజలేషన్ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. ఆన్‌లైన్ పద్ధతిలో వారికి పేమెంట్స్ చెల్లిస్తామన్నారు. గతంలో లాగా పరీక్షల సమయంలో ఆలస్యం జరగదని స్పష్టం చేశారు. ఇంటర్ పరీక్షల కోసం 1,440 సెంటర్లు కేటాయించామని, 1,412 సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు. హాల్ టికెట్లు ఆన్‌లైన్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రాక్టికల్‌లో ప్రభుత్వ కాలేజీల్లో జాంబ్లింగ్ విధానం అందుబాటులోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. జంబ్లింగ్ విధానాన్ని ప్రైవేట్‌లో కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ లెక్చరర్లను ఫ్లయింగ్ స్క్వాడ్స్‌గా పంపిస్తామని తెలిపారు.

### ఆ కాలేజీలకు సెంటర్లు కేటాయించలేదు

7,559 మంది ఇన్విజిలేటర్లలో 4 వేల మంది దాదాపు ప్రభుత్వ లెక్చరర్లు ఉన్నారని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య వివరించారు. విద్యార్థులకు నేరుగా హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. కేజీబీవీలకే కాకుండా కొన్ని ప్రభుత్వ కాలేజీలకు సెంటర్లు కేటాయించలేదన్నారు. 34 శాతం మంది ప్రభుత్వ లెక్చరర్లు, 66 శాతం మంది ప్రైవేట్ లెక్చరర్లను ఇన్విజిలేటర్లుగా వాడుకుంటున్నామని తెలిపారు. పారదర్శకత కోసం ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ప్రాక్టికల్స్‌ల్లో 12 మార్కులు వస్తే విద్యార్థులు ఉత్తీర్ణులవుతారని వెల్లడించారు. గతంలో ఫెయిల్ అయిన 400 మంది బ్యాక్ లాగ్ విద్యార్థులు ఫీజు చెల్లించారన్నారు. ఐపీఈ పరీక్షలు రాసే రెగ్యులర్ విద్యార్థులు దాదాపు 10 లక్షల మంది. బ్యాక్ లాగ్ విద్యార్థులు దాదాపు 60 వేల మంది ఉన్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాని ఆయన పేర్కొన్నారు.






# చివరి టీ20 మనదే

## ఐదో టీ20లో భారత్ ఘనవిజయం.. 4-1తో సిరీస్ కైవసం

**కేవలం 42 బంతుల్లో సెంచరీ నమోదు చేసిన ఇషాన్ కిషన్**

**ఐదు వికెట్లు పడగొట్టి కివీస్ పతనాన్ని శాసించిన అర్షదీప్ సింగ్**


**80 పరుగులతో ఒంటరి పోరాటం చేసిన న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్**

**టీ20 ప్రపంచకప్‌కు ముందు టీమిండియాకు కీలక విజయం**



న్యూజిలాండ్‌తో జరిగిన ఐదో, చివరి టీ20లో టీమిండియా 46 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇషాన్ కిషన్ (103) విధ్వంసక సెంచరీకి, అర్షదీప్ సింగ్ (5/51) ఐదు వికెట్ల ప్రదర్శన తోడవడంతో భారత్ అద్భుత విజయాన్ని అందుకుంది. ఈ గెలుపుతో ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 4-1 తేడాతో భారత్ కైవసం చేసుకుంది. భారత్ నిర్దేశించిన 272 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో, కివీస్ 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. భారీ లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్‌కు ఫిన్ అలెన్ (38 బంతుల్లో 80) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీంతో కివీస్ పవర్‌ప్లేలో వికెట్ నష్టానికి 79 పరుగులు చేసి భారత్‌పై తమ అత్యుత్తమ పవర్‌ప్లే స్కోరును నమోదు చేసింది. అయితే, దూకుడుగా ఆడుతున్న అలెన్‌ను అక్షర్ పటేల్ (3/33) పెవిలియన్ పంపడంతో మ్యాచ్ మలుపు తిరిగింది. తొలి స్పెల్‌లో భారీగా పరుగులు ఇచ్చినప్పటికీ, అర్షదీప్ సింగ్ తన రెండో స్పెల్‌లో అద్భుతంగా రాణించాడు. కీలకమైన రచిన్ రవీంద్ర (30) వికెట్‌తో పాటు మరో నాలుగు వికెట్లు తీసి కివీస్ పతనాన్ని శాసించాడు. దీంతో న్యూజిలాండ్ 19.4 ఓవర్లలో 225 పరుగులకు ఆలౌట్ అయింది. టీ20 ప్రపంచకప్‌కు వారం ముందు ఈ సిరీస్ విజయం భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచనుంది. అంతకుముందు, టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 271 పరుగుల భారీ స్కోరు చేసింది. ఓపెనర్ ఇషాన్ కిషన్ కేవలం 42 బంతుల్లోనే తన తొలి టీ20 అంతర్జాతీయ శతకాన్ని నమోదు చేశాడు. అతనికి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (63) చక్కటి సహకారం అందించాడు. చివర్లో హార్దిక్ పాండ్యా (17 బంతుల్లో 42) మెరుపు ఇన్నింగ్స్‌తో భారత్ స్కోరును అమాంతం పెంచాడు. ఇది టీ20 ఫార్మాట్‌లో భారత్‌కు మూడో అత్యధిక స్కోరు కావడం విశేషం.

# టీ20 ప్రపంచ కప్ నుంచి పాట్ కమ్మిన్స్ ఔట్!



టీ20 ప్రపంచ కప్ 2026 కోసం ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. బోర్డు మొదట ప్రాథమిక జట్టును ఎంపిక చేయగా ఇందులో మాజీ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా ఉన్నాడు, కానీ తాజాగా ప్రకటించిన జట్టులో అతడి పేరు లేదు. దాంతో కమిన్స్ టోర్నమెంట్ నుండి వైదొలిగాడు. కమ్మిన్స్ మాత్రమే కాదు, ఆస్ట్రేలియా ప్రాథమికంగా ప్రకటించిన జట్టులో తాజాగా 2 మార్పులు చేసింది. జనవరి 31న ప్రకటించిన జట్టులో మార్పులు చేయడానికి చివరి తేదీ అని తెలిపింది. భారత్, శ్రీలంకలో జరగనున్న టీ20 ప్రపంచ కప్ 2026 ప్రారంభానికి మరో వారం రోజులు మాత్రమే ఉన్నాయి. ఫిబ్రవరి 7వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఈ టోర్నమెంట్లో మొత్తం 20 జట్లు ఆడతాయి. వీటిని 5 జట్ల చొప్పున 4 గ్రూపులుగా విభజించారు. ఆస్ట్రేలియా గ్రూప్ దీలో ఉంది. ఈ గ్రూప్లోని అన్ని మ్యాచ్‌లు శ్రీలంకలో జరుగుతాయి. ఆస్ట్రేలియాకు జట్టుకు ముందే పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. పాట్ కమ్మిన్స్ వెన్నునొప్పి (లంబర్ స్ట్రెస్ ఇంజురీ) నుండి కోలుకుంటారని, టీ20 ప్రపంచ కప్లో ఆడతారని మేనేజ్‌మెంట్ భావించింది. ప్రారంభ జట్టులో అతడి పేరు ఉంది. కానీ ప్రధాన జట్టులో అతడి పేరు లేకుండా ప్రకటన చేశారు. పాట్ కమ్మిన్స్ మాత్రమే కాదు, తొలుత జట్టులో ఉన్న మాథ్యూ షార్ట్ కూడా ప్రధాన జట్టులో భాగం కాదు. వీళ్లిద్దరి స్థానంలో మాట్ రెన్షా, బెన్ ద్వార్షుయిస్లను ఆసీస్ జట్టులోకి తీసుకున్నారు. అనుభవజ్ఞుడైన ఆల్ రౌండర్ బౌలర్ కమ్మిన్స్ జట్టుకు దూరమవ్వడం జట్టుకు పెద్ద ఎదురుదెబ్బే, కానీ మిచెల్ మార్ష్ కెప్టెన్సీలోని ఈ జట్టు పటిష్టంగా కనిపిస్తోంది. ఇందులో ట్రావిస్ హెడ్, టీమ్ డేవిడ్, జోష్ ఇంగ్లిస్, కామెరాన్ గ్రీన్, జోష్ హేజిల్ వుడ్, మార్కస్ స్టోయినిస్, గ్లెన్ మాక్స్ వెల్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారు. వీరంతా టీ20 ఫార్మాట్లో సత్తా చాటిన క్రికెటర్లు.

### ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్లెట్, టిమ్ డేవిడ్, కూపర్ కనోలీ, బెన్ ద్వార్షుయిస్, కామెరాన్ గ్రీన్, ట్రావిస్ హెడ్, జోష్ హేజిల్ వుడ్, నాథన్ ఎల్లిస్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మాక్స్ వెల్, మార్కస్ స్టోయినిస్, మాథ్యూ రెన్షా, ఆడమ్ జంపా.



# ఆస్ట్రేలియా ఓపెన్ 2026 విజేతగా ఎలైనా రైబకినా

### తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడిన రైబకినా

ప్రతిష్టాత్మక టెన్నిస్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియా ఓపెన్ 2026 మహిళల సింగిల్స్ విజేతగా కజకిస్థాన్ స్టార్ ఎలైనా రైబకినా నిలిచింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 4-6, 6-4, 4-6 తేడాతో ఐదో సీడ్ ఎలైనా రైబకినా చేతిలో ఓటమిపాలైంది. అద్వితీయమైన ప్రదర్శనతో వరల్డ్ నెంబర్ వన్ సబలెంకాకు షాకిచ్చిన ఎలైనా రైబకినా కెరీర్‌లో తొలి ఆస్ట్రేలియా ఓపెన్ టైటిల్‌ను ముద్దాడింది. ఓవరాల్‌గా ఎలైనా రైబకినాకు ఇది రెండో గ్రాండ్‌స్లామ్. అంతకుముందు వింబుల్డన్ 2022 టైటిల్ గెలిచింది. తాజా విజయంతో ఆస్ట్రేలియా ఓపెన్ 2023 ఫైనల్లో సబలెంకా చేతిలో ఎదరైనా పరాజయానికి రైబకినా ప్రతీకారం తీర్చుకుంది. ఆస్ట్రేలియా ఓపెనర్ 2026 విజేతగా నిలిచిన ఎలైనా రైబకినాకు రూ. 25 కోట్ల 25 లక్షల రూపాయల ప్రైజ్‌మనీ లభించింది. ఈ గెలుపుతో రైబకినా తన కెరీర్ బెస్ట్ ర్యాంకింగ్ నెంబర్ 3కి చేరుకోనుంది. సుమారు 2 గంటల 18 నిమిషాల పాటు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ఎలెనా రైబకినా పై చేయి సాధించింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఒక దశలో రైబకినా 0-3తో వెనుకంజలో నిలిచింది. దాంతో సబలెంకా విజయం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ రైబకినా నేలకు కొట్టిన బంతిలా పుంజుకొని వరుస గేమ్‌లు గెలిచి సెట్‌తో పాటు మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన రైబకినా 37 నిమిషాల్లోనే 6-4తో గెలిచింది. రెండో సెట్‌లో సబలెంకా పుంజుకోవడంతో పోరు హోరాహోరీగా మారింది. 55 నిమిషాల పోరాటం తర్వాత 6-4తో సబలెంకా రెండో సెట్ కైవసం చేసుకుంది. దాంతో నిర్ణయాత్మక మూడో సెట్ ఆడాల్సి వచ్చింది. అత్యంత ఉత్కంఠగా సాగిన ఈ సెట్‌లో రైబకినా వెనుకంజలో నిలిచినా.. పట్టు విడవకుండా పోరాడి 46 నిమిషాల్లో సెట్‌ను కైవసం చేసుకోవడంతో పాటు తొలి టైటిల్‌ను ముద్దాడింది. ఈ ఓటమిని తట్టుకోలేకపోయిన సబలెంకా తన సీట్లో కూర్చొని వెక్కి వెక్కి ఏడ్చింది. మూడో సెట్‌లో 3-0తో ఆధిక్యంలో ఉన్నప్పటికీ మ్యాచ్ చేజారడాన్ని ఆమె తట్టుకోలేకపోయింది. ఇప్పటి వరకు నాలుగు గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన సబలెంకా.. మరో నాలుగు ఫైనల్లో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ఒక సెట్ కూడా కోల్పోకుండా విజయాల పరంపర కొనసాగించిన సబలెంకాకు రైబికినా బ్రేక్ వెసింది. 2001, 2002 ఆస్ట్రేలియా ఓపెన్‌లో ఛాంపియన్ అయిన జెన్నిఫర్ కాప్రియాటి చేతుల మీదుగా రైబకినా టైటిల్ అందుకుంది.

# గాయంతోనే జ్వెరెవ్‌ను చిత్తు చేసిన అల్కరాజ్!



మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ 2026లో టెన్నిస్ ప్రపంచం ఓ అద్భుతమైన పోరాటాన్ని వీక్షించింది. టెన్నిస్ ఫ్యాన్స్ దశాబ్దాల పాటు గుర్తుంచుకునే అద్భుత ఘట్టం రోడ్ లేవర్ ఎరీనాలో ఆవిష్కృతమైంది. స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్కరాజ్, జర్మనీ దిగ్గజం అలెగ్జాండర్ జ్వెరెవ్‌ల మధ్య 5 గంటల పాటు సాగిన మెగా వార్‌లో అల్కరాజ్ విజేతగా నిలిచాడు. తొడ, నడుము గాయంతో విలవిల్లాడుతున్నా ఏ మాత్రం పట్టువదలకుండా పోరాడి తన కెరీర్లో మొదటిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో కార్లోస్ అల్కరాజ్ తీవ్రమైన నొప్పితో కోర్టులోనే కుప్పకూలాడు. ఆయనకు మెడికల్ టైమ్-అవుట్ ఇవ్వడంపై జ్వెరెవ్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు. కండరాలు పట్టివేస్తే టైమ్-అవుట్ ఇవ్వకూడదనే నిబంధనను ఆయన గుర్తు చేశాడు. అయితే అల్కరాజ్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆట కాసేపు నిలిచిపోయింది. తొలి రెండు సెట్లను 6-4, 7-6(5)తో గెలుచుకున్న అల్కరాజ్‌కు, గాయం తర్వాత జ్వెరెవ్ గట్టి పోటీ ఇచ్చాడు. తర్వాతి రెండు సెట్లను టై-బ్రేకర్లలో గెలిచిన జ్వెరెవ్ మ్యాచ్‌ను నిర్ణయాత్మక ఐదో సెట్‌కు తీసుకెళ్లాడు. ఐదో సెట్‌లోనూ జ్వెరెవ్ 3-1తో ముందంజలో ఉన్నప్పుడు అల్కరాజ్ కథ ముగిసిందని అందరూ భావించారు. కానీ కాలికి బ్యాండేజీతోనే సింహంలా పోరాడిన అల్కరాజ్.. వరుస గేమ్ పాయింట్లతో 7-5తో చివరి సెట్‌ను కైవసం చేసుకుని మ్యాచ్‌ను ముగించాడు. వచ్చే ఆదివారం జరగబోయే ఫైనల్‌లో అల్కరాజ్ విజయం సాధిస్తే, టెన్నిస్ చరిత్రలో అత్యంత పిన్న వయసులో 'కెరీర్ గ్రాండ్ స్లామ్' (నాలుగు ప్రధాన టైటిల్స్ గెలవడం) పూర్తి చేసిన ఆటగాడిగా రికార్డు సృష్టిస్తాడు. ఓపెన్ ఎరాలో ఈ ఘనత సాధించిన ఎనిమిదో ఆటగాడిగా ఆయన నిలుస్తారు. ఫైనల్‌లో అల్కరాజ్, నొవాక్ జకోవిచ్ లేదా యానిక్ సినర్‌తో తలపడనున్నారు. ఆదివారం మెల్‌బోర్న్ పార్క్ ఓ సరికొత్త చరిత్రకు సాక్షిగా నిలవబోతోంది.

# పల్లెటూరి అమ్మాయిగా ఫరియా అబ్దుల్లా

## భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్

'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది. ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు ప్లలెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జిజి విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.



# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు

## తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు

చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమిందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.





# మరోమారు జంటగా శివాజీ, లయ

## నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.

టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయ-ంబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రిక్రి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

# నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా

## జన నాయగన్ విడుదలపై నటుడు విజయ్



విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్ బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.



# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి

## నటి శృతిహాసన్ భావోద్వేగం

కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463